# శరవేగంగా ఓవర్ బ్రిడ్జి పనులు



**ఎర్రగుంట్ల- నవభూమి :**ఎర్రగుంట్లలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి పొడిగింపు పనులు శరగవేగం గా జరుగుతున్నాయి. ఎంతో కాలంగా ఎదురు చూ స్తున్న ఈ బ్రిడ్జి పనులు ఒక నెలలో పూర్తిచేసుకు ని అందుబాటులోకి రానున్నది. పెరుగుతున్న రైలు వేగానికి తగ్గట్టుగా ఎక్కడా ప్రమాదాలు జరగకూడ దన్న రైల్వే నిబంధనలు అనుసరించి ఎర్రగుంట్లలో ట్రెస్‌పాస్ లేకుండా రైల్వేస్టేషన చుట్టూ ప్రహరీని నిర్మించారు. దీంతో రెండు ఫ్లాట్‌ఫాంలకు వెళ్లేందు కు ప్రొద్దుటూరు వైపు నుంచి రస్తా బంద్ అయ్యిం ది. అలాగే స్టేషన గ్రామాన్ని రెండుగా చీలుస్తూ నడిబొడ్డులో ఉండటంతో ఉత్తరం వైపు నుంచి దక్షి ణం వైపునకు వచ్చేందుకు రస్తా పూర్తిగా బంద్ అయ్యింది. దీంతో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల కు, ఆసుపత్రికి, పోస్టాఫీసు, ప్రొద్దుటూరుకు, బాలి కల హైస్కూల్‌కు, వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. అలాగే దక్షిణం వైపు ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు, జడ్పీహైస్కూల్స్, కాలేజిలు, ము ద్దనూరు వైపు వెళ్లేందుకు తీవ్ర ఆటంకాలు ఏర్పడ్డా యి. రెండు ఫ్లాట్‌ఫాంల్లో ఎక్కడ దిగినా బయటికి రావాలంటే 1.8 కిలోమీటర్లు నడిచి రావాల్సి ఉండే ది. రాత్రి పూట మహిళా ప్రయాణికులకు మరీ ఇబ్బందికరంగా ఉంది. ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి అం దుబాటులోకి వస్తే ఇబ్బందులు తొలుగుతాయి,రూ.58లక్షలతో నిర్మాణం: ఫుట్ ఓవర్ బ్రిడ్జి పొడిగింపునకు రూ.58లక్షలతో టెండర్లు పిలిచా రు. కడప చెందిన కంపెనీ ఈ పనులు దక్కించు కుని నిర్మాణ పనులు మొదలుపెట్టింది. నిర్ణీత కాలపరిధిలోనే దీన్ని పూర్తిచేసేందుకు ప్రయత్ని స్తున్నారు. ఇప్పటికే ఐరనకాలమ్స్‌తో కూడిన పను లు పూర్తిచేసుకుని ఎరెక్షన కూడా సోమవారం పూర్తిచేశారు. కింద భాగంలో మరికొంత ఎరె క్షన పూర్తి కావాల్సి వుంది. వెంటనే సిమెంటు కాంక్రీట్ పనులు కూడా పూర్తిచేసుకుని ఒక నెలలో దీన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నారు.

# గ్రామాల సమన్వయంతో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలి





**దెందులూరు మే 13 నవభూమి:**తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి పార్టీ అభివృద్ధి సంక్షేమానికి సమన్వయంతో పనిచేయాలని పెదపాడు మండల తెలుగు దేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడించారు. పెదపాడు మండల తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా మారడాని రవి, కార్యదర్శిగా వేగుంట సురేష్ ఎంపిక కార్యక్రమం సందర్భంగా దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచాలను అందించి కృతజ్ఞతలు తెలిపిన పెదపాడు మండల నూతన మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శి. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గారపాటి రామసీత, క్లస్టర్ ఇంచార్జి గుత్తా అనిల్,మాజీ ఎంపీపీ మోరు శ్రావణి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొప్పిడి కాశీ బాబు, గారపాటి స్టాలిన్ పార్టీ నాయకులు మందపాటి వేంకటేశ్వర రావు, అక్కినేని వంశీ కృష్ణ, ముళ్ళపూడి సాంబశివరావు, కొమ్మన లక్ష్మణ్ మోహన్ సహా పలువురు పెదపాడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దెందులూరులో పైప్ లైన్ ఇన్ఫాస్ట్రక్చర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**గ్యాస్ పైప్ లైన్లు ద్వారా గ్యాస్ లీక్ అయితే ఎలాంటి చర్యలు తీసుకోవాలని అనేదానిపై అవగాహన కార్యక్రమం**







**దెందులూరు మే 13 నవభూమి :**కాకినాడ నుండి గుజరాత్ రాష్ట్రం వరకు 13 75 కిలోమీటర్ల పొడవున గ్యాస్ పైప్ లైన్ ఉన్న నేపథ్యంలో దెందులూరు మీదగా గ్యాస్ లైన్ వెళ్లిన సందర్భంగా గ్యాస్ లీక్ అయితే ప్రజలు ఎలాంటి చర్యలు తీసుకోవాలని దానిపై పైప్ లైన్ ఇన్ఫాస్ట్రక్చర్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆర్ త్రినాధరావు, కే వెంకటేశ్వరరావు పర్యావరణ పరిరక్షణ అధికారి, రవాణా అధికారి ఎస్వీ కళ్యాణి ఆధ్వర్యంలో జాతీయ విపత్తు స్పందన దళం, ఎన్ డి ఆర్ ఎఫ్ బెటాలియన్ తో దెందులూరు లోని రాజా రైస్ మిల్ ఆవరణలో మార్క్ డ్రిల్ నిర్వహించారు. గ్యాస్ లీక్ అయితే ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనేదానిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి కిలోమీటర్లకు ఒక బోర్డు ఏర్పాటు చేసి దాని మీద టోల్ ఫ్రీ నెంబర్ ని ఇవ్వడం జరిగిందని గ్యాస్ లీక్ అయితే ఫోన్ దూరంగా పట్టిక వెళ్లి టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని అన్నారు వైద్య అగ్నిమాపక విద్యుత్ పంచాయతీ రెవెన్యూ జాతీయ స్పందన దళం బెటాలియన్ తో సహా రిస్క్ టీం అందరం వచ్చి ఎలాంటి ప్రాణనష్టం కానీ ఆస్తి నష్టం గాని జరగకుండా లీకేజీని అరికట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజా రైస్ మిల్ అధినేత సోమరాజు, దెందులూరు తాసిల్దార్ బత్తుల సుమతి. గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కందుకూరు అన్నా క్యాంటీన్‌లో ఉచిత అన్నదానం

**కందుకూరు, మే 13 (నవభూమి )** కందుకూరు అన్నా క్యాంటీన్‌లో మంగళవారం ఉచిత అన్నదానం జరిగింది. సంతోష్ నగర్‌కు చెందిన రిటైర్డ్ ఆర్ఎంపీ ఉద్యోగి దార్ల దాసు సంవత్సరీకం సందర్భంగా ఆయన కుమారుడు దార్ల సందీప్, కోడలు భానుప్రియ, మనవరాలు సన్వి శివప్రియ, మనవడు లోహన్ రుద్ర ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం విందును క్యాంటీన్‌కు వచ్చిన వారందరికీ ఉచితంగా అందజేశారు. దాతల కుటుంబ సభ్యులు స్వయంగా వడ్డించి ఆప్యాయంగా అతిథులను చూసుకున్నారు. ఈ ఉచిత అన్నదానంతో పేదలు, కూలీలు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు కడుపు నిండా భోజనం చేశారు. దార్ల దాసు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు చేపట్టిన ఈ కార్యక్రమం పలువురి ప్రశంసలు అందుకుంది. అన్నా క్యాంటీన్ నిర్వాహకులు మరియు లబ్ధిదారులు దాతల కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.



## జాబ్ కార్డులు పొందిన

# ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలి

- వేసవి దృష్ట్యా పని ప్రదేశంలో కూలీలకు సౌకర్యాలు కల్పించాలి
- ఉపాధిహామీ పనులు ద్వారా గ్రామాలు కళ కళ లాడాలి
- రూ. 25 లక్షలతో సానిగూడెంలో చేపట్టిన కొత్త చెరువు తవ్వకం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి





**దెందులూరు, మే, 13 నవభూమి :**జాబ్ కార్డులు పొందిన ప్రతీ ఒక్కరికీ పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. దెందులూరు మండలం సానిగూడెం గ్రామంలో రూ 25 లక్షల వ్యయంతో సాగునీటి అవసరాలకు ఉపయోగపడే 68 ఏకరాలు క్రొత్త చెరువు నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. పనిచేసే ప్రదేశంలో కూలీలకు త్రాగునీరు, మజ్జిగ వంటివి అందించాలని, ఎండ దెబ్బ తగలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉదయం 6 గంటల నుండే పనులు ప్రారంభించి 10 లోపున పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామాలు అభివృద్ధి బాట పట్టాలని, గ్రామాలలో రోడ్లు,డ్రైనేజి వంటి మౌలిక సదుపాయాలు కల్పనకు ఉపాధి హామీ పథకం ఎంతగానో తోడ్పడుతుందని, అంతేకాక ప్రజల వలసలను నివారించవచ్చన్నారు. 130 మంది ఉపాధి హామీ శ్రామికులతో చేపట్టిన పనులలో మంగళవారం ఎంత మంది పనికి వచ్చారని మస్తరు షీటును పరిశీలించి నాలుగు మంది ఎందుకు ఆబ్సెంటు అయ్యారని జిల్లా కలెక్టరు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సాయంత్రం పనులు చేపట్టాలన్నారు. పామాయిల్ కోతపనికి వెళ్ళారని బదులిచ్చారు. అక్కడ రోజుకి ఎంత కూలి వస్తుందని జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. అక్కడ రూ 500 ఇస్తారని బదులిచ్చారు. అక్కడ రోజంతా పనిచేస్తే 500 రూపాయలు మాత్రమే ఇస్తారని,ఇక్కడ కేవలం నాలుగు గంటలు పని చేస్తే రూ 290 రూపాయలు ఇస్తున్నామని,మరో 10 నిమిషాలు పని సమయం పెంచితే 307 రూపాయలు చొప్పున అందజేస్తామని జిల్లా కలెక్టరు స్పష్టం చేయగా ఉపాధి హామీ శ్రామికులు హర్షం వ్యక్తం చేశారు. పనులకు ఇబ్బంది ఏమైనా ఉన్నాయా, సమస్యలు ఉంటే తెలియజేయాలని,పనికి హాజరు కానివారికి మస్తరు వేసి డబ్బులు జమ చేస్తున్నారా, డబ్బులు సకాలంలో జమ అవుతున్నాయా,ఉపాధి హామీ పనులు లేనప్పుడు వ్యవసాయ పనులకు వెళ్తారా అనేక ప్రశ్నలు వేసి జిల్లా కలెక్టరు సమాధానాలను తెలుసుకున్నారు. అందరికీ చల్లని త్రాగునీరు అందిస్తున్నారా అడగగా నాలుగు టిన్నులు సిద్ధంగా ఉన్నాయని చెప్పగా ఇవి సరిపోతాయా అని అడగగా సరిపోతాయని అవసరమైతే మరల తెప్పిస్తున్నారని చెప్పడంతో జిల్లా కలెక్టరు సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రధమ చికిత్స కిట్ ను పరిశీలించి వాటిలో ఏ మందులు ఉన్నాయో జిల్లా కలెక్టరు స్వయంగా పరిశీలించారు. వేసవి దృష్ట్యా భోజనం,అల్పాహారం తినుటకు చలువరాతి పందిర్లను జిల్లా కలెక్టరు పరిశీలించారు. వడ దెబ్బ తగిలితే ఏలా గుర్తుస్తారని, ఏటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని అడిగి తెలుసుకుని ఉపాధి హామీ శ్రామికులకు పూర్తిస్థాయిలో జిల్జా కలెక్టరు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ వేసవికాలం గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులు వేగవంతంగా చేసుకునుటకు మంచి అవకాశం ఉన్నందున కావలసిన పనులు పూర్తి చేసుకోవాలని అన్నారు. పనులు నాణ్యతా ప్రమాణాలు తప్పక పాటించాలని, రైతులకు,గ్రామ ప్రజలకు ఉపయోగ పడేలా అభివృద్ధి కార్యక్రమాలు ఉండాలని సూచించారు. జాబ్ కార్డు పొందిన వారికి ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పని కల్పించాలని,అలాగే నిర్ణీత సమయంలోగా వారి వారి ఖాతాలకు డబ్బులు జమచేసి, వారికి తెలియజేయాలని డ్వామా అధికారులకు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆదేశించారు. ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, డ్వామా పిడి కె.వి. సుబ్బారావు,తహశీల్దారు బి.సుమతి,యంపిడివో కె.శ్రీదేవి,ఏపివో పి.ఫాతిమా, గ్రామ సర్పంచి రామకృష్ణ,పంచాయతీ కార్యదర్శి యన్.రవికిషోర్, మాజీ గ్రామ సర్పంచి యలమర్తి శ్రీనుబాబు,గ్రామ సచివాలయం,జాతీయ ఉపాధి హామీ టెక్నికల్ సిబ్బంది,ఆశా వర్కర్లు,గ్రామ నాయకులు, ఉపాధిహామీ శ్రామికులు, తదితరులు పాల్గొన్నారు.

## మురళీ నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన

# వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి

- బాగేపల్లి టోల్గేట్ వద్ద వైయస్ జగన్‌కు ఘన స్వాగతం
- 25 లక్షల ఆర్థిక సహాయం
- కళ్ళి తండాలో మురళి నాయక్‌కు నివాళులు
- హాజరైన మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు











**అనంతపురం బ్యూరో మే 13 నవభూమి :**భారతదేశం పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధంలో ఈనెల 8 తేదీన శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం క ల్లి తాండా గ్రామానికి చెందిన మురళి నాయక్ పాకిస్తాన్ ఉగ్రవాదులతో వీరోచితంగా పోరాడి వీరమరణం పొందారు. వీర జవాన్ కు నివాళు లు అర్పించడానికి మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం క ల్లి తాండకు చేరుకొని మురళి నాయక్ చిత్రపటానికి ఘన నివాళులను అర్పించారు. మురళి నాయక్ తండ్రి శ్రీరామ్ నాయక్, తల్లి జ్యోతిబాయి లను మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బెంగళూరు నుంచి కాన్వాయ్ ద్వారా గోరంట్ల మండలం క ల్లి తండాకు వస్తుండగా కర్ణాటక రాష్ట్రం బాగేపల్లి టోల్గేట్ వద్దకు చేరుకోగానే అనంతపురం ఉమ్మడి జిల్లా నుంచి వైసీపీ మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, మాజీ ప్రజా ప్రతినిధులు వైసీపీ నాయకులు, వైసిపి కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. జిల్లాలోని వందలాది వాహనాలు బాగేపల్లి టోల్గేట్ వద్దకు మంగళవారం ఉదయాన్నే చేరుకున్నాయి. వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాక కోసం వైసిపి నాయకులు , కార్యకర్తలు, అభిమానులు ఎదురు చూశారు. దీంతో మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి కారులో నుంచి బయటికి వచ్చి ప్రజలకు అభివాదం చేశారు. ఈ నేపథ్యంలో అక్కడున్న వైసిపి శ్రేణులు, ప్రజలు వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎం, సీఎం అంటూ నినాదాలు చేశారు. మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డికి కొంతమంది నేతలు బొకేలు అందించి స్వాగతం పలికారు. తమ అభిమాన నేతతో కరచాలనం చేయడానికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎగబడ్డారు. వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డిని చూడడానికి ప్రజలు కార్యకర్తలు వేల సంఖ్యలో వచ్చారు. అనంతరం గోరంట్ల మండలం క ల్లి తాండా జరిగిన విలేకరుల సమావేశంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ ప్రజల రక్షణ కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మురళి నాయక్ రాష్ట్ర ప్రజలందరికీ పెద్దలకు ఒక స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. అన్నదమ్ముల, అక్క చెల్లెళ్ల రక్షణ కోసం మురళి నాయక్ చేసిన ప్రాణ త్యాగం మరువలేనిది అన్నారు. దేశంలో యుద్ధంలో పోరాడి చనిపోయిన వీర జవాన్లకు వైసిపి ప్రభుత్వం లో 50 లక్షల రూపాయలను ఇస్తామని మాట ఇవ్వడం జరిగిందని ఆ ప్రకారం చనిపోయిన వీర జవాన్ కుటుంబానికి 50 లక్షల రూపాయలు వైసిపి ప్రభుత్వం లో ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం కూడా ముర ళి నాయక్ కుటుంబానికి 50 లక్షలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. మురళి నాయక్ కుటుంబానికి వైసిపి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. వైసిపి పార్టీ తరఫున 25 లక్షల రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. మరణించిన మురళి నాయక్ ఆత్మకు శాంతి కలగాలని ఆ దేవున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. మురళి నాయక్ కుటుంబానికి వైసిపి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్, అనంతపురం జిల్లా వైసిపి అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ మంత్రులు మాల గుండ్ల శంకర్ నారాయణ,సాకే శైలజనాథ్, మాజీ ఎమ్మెల్యేలు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, కేతిరెడ్డి వెంకట్రాంరెడ్డి, చాంద్ బాషా, దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, వైసీపీ నేతలు కోగ టం విజయభాస్కర్ రెడ్డి, మహాలక్ష్మి శ్రీనివాస్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంటి చంద్రశేఖర్‌కు జాతీయ సామాజిక సేవా పురస్కారం



**అమలాపురం, మే 13( నవ భూమి ప్రతినిధి):**ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ (ఎపిజెయు) 5 వ వార్షికోత్సవం సందర్భంగా, విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం వేదికగా, మాజీ రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ నేషనల్ మెమోరియల్ అవార్డ్స్ 2025 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజానికి విశిష్ట సేవలు అందిస్తున్న పలువురు సేవా మూర్తులను సత్కరించి జాతీయ పురస్కారాలను అందజేశారు. ఇందులో భాగంగా . అంబేద్కర్ కోనసీమ జిల్లా పొన్నమండ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గంటి చంద్రశేఖర్ ను ఘనంగా సత్కరించారు. ఆపదలో ఉన్నవారికి పలు సేవా సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తూ, విద్యార్థులకు ప్రేరణ కలిగిస్తూ నేటి సమాజంలో అందరికీ ఆదర్శంగా నిలిచిన నేపథ్యంలో.. గంటి చంద్రశేఖరును గుర్తించి, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ ప్రతినిధులు,మైనారిటీ వ్యవహారాల సలహాదారులు,మాజీ శాసనమండలి అధ్యక్షులు ఎం.ఎ షరీఫ్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించి జాతీయ సామాజిక సేవా పురస్కారాన్ని అందజేశారు. పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# పోతునూరు గ్రామ తెలుగు యువత అధ్యక్షుడిగా బాలు ఏకగ్రీవ ఎంపిక

**పోతునూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు కార్యదర్శులుగా నున్న లక్ష్మణ్, కార్యదర్శిగా తోట సురేష్ నియామకం**



**దెందులూరు మే 13 నవభూమి :**మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన పోతునూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నున్నలక్ష్మణ్, తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా తోట సురేష్, తెలుగు యువత అధ్యక్షుడిగా బాలు ఎంపికయ్యారు. కమిటీ నూతనంగా ఎన్నికయింది. ఈ సందర్భంగా నూతన గ్రామపట్ట అధ్యక్షులు కార్యదర్శులు ఎంపికైన నున్న లక్ష్మణ్ తోట సురేష్ లు మాట్లాడుతూ గ్రామ పార్టీ బలోపేతానికి పూర్తిస్థాయిలో పనిచేస్తామని పార్టీ లో అందర్నీ కలుపుకుని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని వారు అన్నారు. మండల కమిటీలు ఉపాధ్యక్షులుగా ఎంపికైన పోతునూరు గ్రామం మాజీ ఎంపీటీసీ తలారి ధన్య కుమారును నూతన గ్రామ కమిటీని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్, కొత్త సాంబశివరావు, బొడ్డేటి మోహన్ బాబు, చలసాని రాంబాబు, గ్రామ యూనిట్ ఇంచార్జ బాయి రాంప్రసాద్ తదితర పార్టీ నాయకులు ఉన్నారు.

# రామారగూడెం తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ఎంపిక






**దెందులూరు మే 13 నవభూమి:**దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు,దెందులూరు నియోజక వర్గం తెలుగు యువత అధ్యక్షులు మోతుకురి నాని బాబు ఆధ్వర్యంలో జరిగిన గ్రామ పార్టీ కమిటీ ఎంపిక కార్యక్రమం లో రామారావు గూడెం గ్రామా తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీని నూతనం గా నియమించడం జరిగింది. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా (ప్రెసిడెంట్) గా దాసరి రాజుని, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులుగా (వైస్ ప్రెసిడెంట్ )గా దౌలూరి లక్ష్మణరావు,,జనరల్ సెక్రటరీగాలి కొత్తపల్లి వెంకటేశ్వరావును ఆర్గనైజింగ్ సెక్రటరీలి గా యాదవుల పేటకు చెందిన తెలుగుదేశం పార్టీ యువనేత రాజబోయిన రమేష్ ను ,యర్రా బాబూరావు మరియు మందపాటి పృథ్విలను లిసెక్రెటరీ గా మలక చర్ల గ్రామానికి చెందినపరసా రామక్రిష్ణ కల్లెపల్లి పెద్దిరాజు మరియుమద్దా నాగేంద్రబాబు ట్రెజరర్‌లిగా నాగం గంగరాజుని నియమించడం జరిగిందని పార్టీ అభివృద్ధి సంక్షేమానికి అందరం కలిసి పనిచేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బాలిన కామయ్య, పర్వతనేని సుబ్బారావు, పేరం యే దాసు, పేరం నాగరాజు, కొత్తపల్లి రాంబాబు రామ్, వీరబోయిన శ్రీనివాసరావు, వీరబోయిన వీరన్న, కొత్తపల్లి గంగరాజు తో పాటు పలువురు ఉన్నారు.

# సుష్మా చారిటబుల్ ట్రస్ట్ అనాధలకు విరాళం అందజేత

**దేశం అభివృద్ధి చెందాలంటే చదివే చాలా ముఖ్యం**



**దెందులూరు మే 13 నవభూమి:**దేశం అభివృద్ధి చెందాలంటే చదువు చాలా ముఖ్యమని ప్రతి ఒక్కరు చదువుకుని బాగా అభివృద్ధి చెందాలనేదే సుష్మా చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యమని సుష్మా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వల్లూరు వెంకటకృష్ణ అన్నారు. ఆర్థికంగా వెనకబడి చదువుల్లో రాణిస్తున్న విద్యార్థులకు ప్రతి ఏటా లక్షల రూపాయలను విరాళా రూపంలో అందజేస్తూ వారికి అండగా నిలుస్తున్న సుష్మా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వల్లూరు వెంకట కృష్ణారావు పేదలకు అనాధలకు ఆర్థిక సహాయం విరాళాలు అందిస్తూ మరోసారి తన దాచుత్వాన్ని చాటుకున్నారు .కృష్ణాజిల్లా ఆగిరిపల్లి మండలం తోటపల్లి లోని హిల్ పేరడైజ్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఇద్దరు అనాధులైన డి కరుణ కే లోకేశుల చదువు నిమిత్తం ఐదు లక్షల రూపాయలను ఆ సంస్థ ప్రతినిధికి పెదపాడు మండలం నాయుడు గూడూరు గ్రామానికి చెందిన వల్లూరు సుష్మాచారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వల్లూరు వెంకటకృష్ణ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వెంకట కృష్ణయ్య మాట్లాడుతూ సుష్మా చారిటబుల్ ట్రస్ట్ తరఫున ప్రతి ఏటా అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు మెడికల్ క్యాంపులు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో పేద విద్యార్థులను గుర్తించి వారికి ప్రతి ఏటా స్కాలర్షిప్లను అందజేస్తున్నామన్నారు. పేద విద్యార్థులకు అండగా వారి విద్యాభివృద్ధికి తమ వంతు కృషిని సహకారాన్ని ఎల్లప్పుడూ అందిస్తామని ఈ సందర్భంగా వెంకటకృష్ణయ్య తెలిపారు. అనంతరం రూ 5 లక్షల చెక్కును పాఠశాల ప్రతినిధికి సుష్మా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొల్లూరు వెంకట కృష్ణ వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వల్లూరు సుభద్రాదేవి ఎంఈఓ దేవినేని వెంకటరమణ పాఠశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బ్రహ్మంగారిమఠాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా..



**బ్రహ్మంగారిమఠం-నవభూమి :** బ్రహ్మంగారిమఠం మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిది ద్దుతామని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ పేర్కొన్నా రు. సోమవారం బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల ఆవరణలో నూతనంగా ఇంట ర్మీడియట్ కళాశాల భవనాన్ని రూ.కోటి32 లక్షల వ్యయంతో నిర్మించ డానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠం మండలంలో ప్రస్తుతానికి నవోదయ పాఠశాల నిర్మాణానికి 20 ఎకరాల భూమిని పరిశీలించామని, అలాగే గతంలో రూ.25 కోట్లతో మహా గురుకులాన్ని తోట్లపల్లె గ్రామంలో నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుతం చిన్న చిన్న మరమ్మతులు ఉండడంతో వాటిని కూడా ఇటీవల పరిశీలించి సంబంధిత కాంట్రాక్టరుకు పనులు చేయాలని తెలిపామన్నారు. 2025-26 విద్యాసంవత్సరానికి జూన మొదటి వారంలో విద్యార్థులు అడ్మిషన్లు చేయించి పాఠశా లను పునః ప్రారంభిస్తామని పేర్కొన్నారు. బ్రహ్మం గారిమఠం మండలంలో 700 ఎకరాలు ఉంటే 1500 ఎకరాలు ఆనలైనలో వివిధ వ్యక్తులపై చేయించుకున్నారన్నారు. ఆ విషయంపై జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకెళ్లగా, కమిటీలను వేశామని, త్వరలోనే రికార్డులు పరిశీలించి అనర్హులను తొలగించి భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, యు వ నాయకుడు మల్లిఖార్జునరెడ్డి, శివాయాదవ్, సాంబశివారెడ్డి, మైదుకూరు యువత ఉపాధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, ఎస్ఆర్ శ్రీనివాసులరెడ్డి, పుట్ట ప్రభాకర్‌యాదవ్, ఉపాధ్యక్షు డు శీలం నరసింహగౌడ్, సర్పంచ నారాయణ, పాల్గొన్నారు.

## రైతులను నష్టపరిచే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి :గ్రామ సర్పంచ్ కేశవరావు



**దెందులూరు మే 13 నవభూమి :** ఏలూరు జిల్లా... కామవరపుకోట మండలం ఆడమిల్లి గ్రామంలో పారేపల్లి వెంకటాచార్యులు తండ్రి లక్ష్మీనారాయణ కు సంబంధించిన, రోడ్డు పక్కన ఉన్న పొలంలోని బోరును.. గుర్తు తెలియని దుండగులు బోరుచుట్టు పామాయిల్ కమ్మలు పేర్చి నిప్పు పెట్టడంతో బోర్ కు సంబంధించిన ప్లాస్టిక్ కేసింగ్, పైపు పూర్తిగా కాలిపోవడంతో మోటార్ బోరులో పడిపోయింది. బోరు మొత్తం పూర్తిగా ధ్వంసం అయిపోయింది. సమాచారం అందుకున్న తడికలపూడి ఎస్సై చెన్నారావు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పూర్తిగా పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు. ఎస్సై చెన్నారావు తో పాటు ఆడమిల్లి గ్రామ సర్పంచ్ గూడపాటి కేశవరావు, శ్రీనివాసరావు,బాబ్జీ, రాంబాబు తదితరులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. గ్రామ సర్పంచ్ గూడపాటి కేశవరావు మాట్లాడుతూ రైతులను ఇబ్బంది పెట్టే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## జీవో నెంబర్-3 పునరుద్దరణ ప్రకటనపై హర్షం

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి కేంద్ర కమిటీ సభ్యులు మడివి నెహ్రూ



**ఎటపాక-నవభూమి :** రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సమీక్ష సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగ అవకాశాలను స్థానిక గిరిజనులకే కేటాయించ డానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేస్తూ, 2000ల సంవత్సరంలో అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం గిరిజన ప్రయోజనాల కోసం 3జీఓ ని రూపొందించి, ఏజెన్సీ ఉద్యోగాలు స్థానిక ఆదివాసీల కేటాయించామని, న్యాయ సమీక్షలు 3 జీవో రద్దయిందని, గిరిజనుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, 3జి ఒపునరుద్ధరణకు చర్యలు చేపడుతున్నామని ప్రకటించడాన్ని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జె ఏ సి స్వాగతిస్తున్నామని, అలానే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నార చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఏపి ఏజెఏసి కేంద్ర కమిటీ సభ్యులు మడివి నెహ్రూ తెలియజేశారు. ఈ సందర్భంగా మడివి నెహ్రూ మాట్లాడుతూ ప్రభుత్వాన్ని వెంటనే ట్రైబల్ అడ్వైజరీ కమిటీని (టి ఏ సి) ఏర్పాటు చేయాలని, అనంతరం 3జీవో పునరుద్ధరణ లో భాగంగా వెంటనే ఏజెన్సీ నియామకాల చట్టాన్ని రూపొందించాలని, ప్రస్తుత మెగా డిఎస్సి నుండి ఏజెన్సీ ఉద్యోగాలను మినహాయించి, ఏజెన్సీ నియామకాల చట్టం రూపొందించిన, ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ ని చేపట్టాలని డిమాండ్ చేశారు. ట్రైబల్ అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేసి, ఏజెన్సీ ఉద్యోగ నియామకాల చట్టాన్ని రూపొందించి ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ ని చేపట్టే అంతవరకు ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ ఉద్యమ కార్యాచరణని కొనసాగిస్తుందని తెలియజేశారు. ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఐటిడిఏ కేంద్రాలలో రిలే నిరాహార దీక్షలు, స్థానిక ప్రజాప్రతినిధులకు విన్నపాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## ఏపీ రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మెన్‌గా టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్

### ఘనంగా సత్కరించిన గౌస్ మొద్దిన్

**అనంత పురం మే 13 నవ భూమి :** తెలుగుదేశం పార్టీ విధేయులకు ఎప్పుడు అండగా ఉంటుందని మరోసారి రుజువైందని మాజీ గ్రంథాలయ చైర్మన్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిరాయితీ గౌస్ మొద్దిన్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ గా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ వెంకట శివుడు యాదవ్ ఎన్నికపై గౌస్ మొద్దిన్ హర్షం వ్యక్తం చేశారు. నేడు టిడిపి జిల్లా పార్టీ కార్యాలయం నందు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఆదెన్న మరియు టిడిపి నాయకులతో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గౌస్ మొద్దిన్ మాట్లాడుతూ వెంకట శివుడు యాదవ్ గత 20 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో ఉన్నారన్నారు. గుంతకల్ కు చెందిన వెంకట శివుడు యాదవ్ టిడిపి పార్టీలో సామాన్య కార్యకర్త స్థాయి నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో జిల్లా అధ్యక్షుడు స్థాయికి ఎదిగారన్నారు. 2024 ఎన్నికల సమయంలో జిల్లా అధ్యక్షుడుగా నియమిపబడ్డ వెంకట శివుడు యాదవ్ జిల్లాలో అందర్నీ సమన్వయం చేసుకుంటూ పార్టీ గెలుపుకు కృషి చేశారన్నారు. వెంకట శివుడు యాదవ్ విధేయతకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మెన్ ప్రకటించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బుల్లె రామకృష్ణ, పప్పూరు లక్ష్మీనారాయణ, బాబు తదితరులు పాల్గొన్నారు.




## నగర ప్రాంతంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్

# నిషేధం అమలు చేయాలి

◆పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచే డోర్ టు డోర్ తడి, పొడి చెత్త సేకరణ పనులు జరగాలి

◆అనంతపురం నగరంలోని నిర్మలానంద నగర్ లో పారిశుద్ధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, మే 13 నవభూమి :** నగరంలోనిప్రాంతంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలు చేయడం జరుగుతుందని, ఇందుకు ప్రజలంతా సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని నిర్మలానంద నగర్ పరిధిలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నిషేధం అమలు చేయనున్న నేపథ్యంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను ప్రజలెవరు ఉపయోగించరాదన్నారు. పట్టణ ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి డోర్ టు డోర్ తడి, పొడి చెత్త సేకరణ జరగాలని ఆదేశించారు. అలాగే కమర్షియల్ ఏరియా నందు ప్రతిరోజు చెత్తను తొలగించే విధంగా చూడాలని, నగరంలోని శానిటేషన్ సెక్రటరీలు సెట్స్ ( వాకి టాకీ) ఉపయోగించాలని, ప్రతి 350 ఇండ్లకు చెత్తను సేకరించుటకు ఒకమైక్రో పాకెట్ అటెండర్, 2 వర్కర్లు ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ పారిశుద్ధ తనిఖీల్లో భాగంగా ప్లాస్టిక్ చెత్త తొలగించుటకు ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు, వార్డులో ఎంతమంది శానిటేషన్ వర్కర్లు పనిచేస్తున్నరు, గృహాల నందు చెత్తను సేకరించుటకు ఏ సమయం నుండి ఏ సమయం లోపల గృహాలలో చెత్తను సేకరించుటకు సానిటేషన్ వర్కర్లు అందుబాటులో ఉంటున్నారు, దుకాణదారులు ప్లాస్టిక్ మరియు చెత్తను దుకాణం ఎదుట రోడ్డుపై వేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు, తదితర విషయాలను వార్డు సెక్రటరీ, ఎమ్హెచ్ఓ, మున్సిపల్ కమిషనర్లను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అనంతపురం నగరంలోని దుకాణదారులకు తడి చెత్త, పొడి చెత్తకు వేరువేరుగా ఉండేటట్లు దుకాణం వద్ద డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయాలని, అలాగే షాపుకు వచ్చు వినియోగదారులు వాటిని ఉపయోగించుకోవాలన్నారు. అలా కాకుండా షాపు ఎదురుగా చెత్తను వేసినచో దుకాణదారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఆ విధంగా షాపు యజమానులకు తెలియజేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. ఆ విధంగా ఏర్పాటు చేసుకోవాలని అక్కడే ఉన్న దుకాణదారునికి తెలియజేశారు. ఇది మొదటిసారి కావడంతో మీకు తెలియజేయడం జరుగుతున్నదని, ఇలాగే రాబోయే రోజుల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అక్కడ ఉన్న దుకాణదారునికి తెలియజేశారు. అలాగే దుకాణదారులు దుకాణానికి పరిసర ప్రాంతాలలో ప్లాస్టిక్ ఇతరత్రా చెత్తాచెదారం లేకుండా



చూసుకోవాలని దుకాణదారునికి తెలియజేశారు. సచివాలయం వారీగా ఎన్ని గృహాలు ఉన్నాయి, అందులో ఎంతమంది శానిటేషన్ వర్కర్స్ ఉన్నారు, నివేదికలు వెంటనే తయారుచేసి ఇవ్వాలని, శానిటేషన్ వర్కర్లు తక్కువ ఉన్నచోట కొత్తవారిని నియమించేందుకు మున్సిపల్ సమావేశం నందు నిర్ణయం తీసుకొని నివేదకలు సమర్పించాలని దానిపై సిడిఎంఏ గారితో మాట్లాడి త్వరితగతిన ఏర్పాటు చేసినందుకు కృషి చేస్తామన్నారు. అలాగే నిర్మలానంద నగర్ కాలనీలో నివాసం ఉంటున్న రేఖ అనే మహిళ ఇంటికి చెత్తను సేకరించేందుకు శానిటేషన్ వర్కర్లు ప్రతిరోజు వస్తున్నారా, ఏ టైంకి వస్తారని అడిగారు. దానికి సమాధానంగా ప్రతిరోజు వస్తారని, ఎనిమిది నుండి తొమ్మిది గంటల మధ్యలో రావడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కి ఆమె తెలియజేశారు. అలాగే మీరందరూ తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా ఉంచాలని వారికి తెలిపారు.అలాగే ఒక ట్రాక్టర్ ఒక రోజుకు దాదాపు 1,200 ఇండ్ల వరకు తడి, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించడం జరుగుతుందని కమిషనర్ జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శానిటేషన్ పనులు చేస్తున్న వర్కర్ కు చేతికి గాయం కావడం గమనించి వారికి మందులు వేసుకోవాలని సూచించి అలాగే శానిటేషన్ పనులు చేస్తున్న వారికి గ్లౌజస్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో అనంతపురం మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, ఎస్సీ కార్పొరేషన్ చంద్రశేఖర్, మున్సిపల్ మెడికల్ ఆఫీసర్ బిఎల్ నరసింహ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షకీల్, శానిటేషన్ సెక్రటరీ తోసిఫ్ శర్మస్, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే లైన్ నిర్మాణంలో భూములు కోల్పోయిన

# రైతులకు న్యాయం చేకూరుస్తా





ఎంపి గంటి హరీష్ మధుర్

**అమలాపురం. మే 13.(నవభూమి ప్రతినిధి):** అంబేద్కర్ కోనసీమజిల్లాలో రైల్వే లైన్ నిర్మాణానికి సంబంధించి భూములు కోల్పోయే రైతులను ప్రజలందరిని ఆదుకోవడం జరుగుతుందని అమలాపురం ఎంపీ గంటి హరీశ్ మాదుర్ అన్నారు. మహిపాల చెరువు గ్రామ పరిధిలో ఓ ఫంక్షన్ హల్ లో అయినవిల్లి, అమలాపురం రూరల్ మండలాలకు సంబంధించిన భూములు కోల్పోతున్న రైతులు నివాస గృహాలు నష్టపోయో గృహ యజమానులతో నిర్వహించిన సమావేశంలో రెవెన్యూ అధికారులు తో కలసి ఎం.పి.హరీష్ పాల్గొన్నారు. రైతులు,ప్రజలు అభిప్రాయాలు ను సేకరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తనపై నమ్మకంతో విజయాన్ని అందించారని వారి ఆకాంక్షలు, ఎన్నికల ముందర ఇచ్చిన హామీలు అమలుకు కట్టుబడి ఉంటానన్నారు.. తన తండ్రి స్వర్గీయ జి ఎం సి బాలయోగిపై నమ్మకంతో రైల్వే లైన్ నిర్మాణానికి భూములిచ్చిన అందరినీ ఆదుకుంటామని హామీ ఇచ్చారు.పలువురు రైతులు మాట్లాడుతూ తమ భూములన్నీ సారవంతమైన భూములని పలురకాల పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్నామని, బహిరంగ మార్కెట్లో లక్షల్లో పలికే భూములకు వేలల్లో పరిహారం ఇస్తామంటే ఎలా అని,తగిన రీతిలో పరిహారం అందించాలని ఎకరం పొలంలో 90 సెంట్లు అవసరం అని తీసుకుంటే మిగిలిన 10 సెంట్లులలో ఎం పండించుకోగలమని దీనిని కూడా దృష్టిలో ఉంచుకోవాలని కోరారు.. అలాగే నివాస గృహాలు కోల్పోతున్న వారికి ఇల్ల స్థలాలు ఇచ్చి,ఇంటి నిర్మాణానికి పూర్తి పరిహారం అందించాలని కోరారు..కోనసీమ రైల్వే లైన్ కు సంబంధించి అయినవిల్లి , అమలాపురం రూరల్ మండలాల్లో ఏడు గ్రామాలకు చెందిన ). నూట యాభై మంది హెక్టార్ల భూమి అవసరమని గుర్తించగా, రెండు వేల ఇరువది ఒకటి సం"లో రైల్వే లైన్ నిర్మాణానికి అప్పటి ఎంపి, మాజీ లోక్ సభాపతి స్వర్గీయ జి.ఎం.సి.బాలయోగి హయాంలో చర్యలు తీసుకొన్న సంగతి అందరికి తెలిసిందే.మరలా ఇరువది సం"లు తర్వాత ఆయన తనయిడు ఎంపీ హరీష్ మాదుర్ చొరవతో భూములు కోల్పోతున్న ప్రతీ ఒక్కరికీ పూర్తి గా న్యాయం చేసి, కోనసీమ అభివృద్ధి కి దోహదం చేసే రైల్వే లైన్ ఏర్పాటుకు ముందడుగు వేయడం పట్ల ఈ సమావేశంలో పాల్గొన్న రైతులు ఎంపి హరీష్ మాధురిని కొనియాడారు.

# ప్రాణాలు తీస్తున్న అక్రమ ఇసుక

◆ సి.పి.ఎం. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఐ.వి.

**ఎటపాక నవభూమి న్యూస్:** ఎటపాక మండలం ఇసుక దొంగలకు అడ్డగా మారింది. 2009 సంవత్సరం తర్వాత ఇసుక ద్వారా కోట్లు సంపాదించవచ్చని అధికారంలో ఉన్న వాళ్ళు దారి చూపించారు. ఆనాటి నుండి నేటి వరకు ఇసుక వ్యాపారం చేస్తూ లాభ పడుతున్న వాళ్ళు ఉన్నారు. గెలుస్తున్న పార్టీలు ఆ ఇసుకను వ్యాపార వస్తువుగా మార్చి, ఇసుక దొంగలకు అవకాశం కల్పిస్తున్నాయి. ఈ క్రమంలో దొంగతనంగా ఇసుకను అమ్ముకోవాలని అడ్డదారులు తొక్కుతూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఇటీవల కాలంలో వెంట వెంటనే ఎటపాక , రాయనపేట పరిధిలో దొంగతనంగా ఇసుక తోలుతూ ఇద్దరు చనిపోయిన ఘటనలు మనం చూశాము. ఈనెల 6వ తేదీన ఇసుక అక్రమ దందా పనిలో భాగంగా ఇసుకను దొంగ చాటుగా ఎటపాకలో దాచుకోవడం కోసం చేసిన ప్రయత్నం వలన ఇసుక లారీ బోల్తా పడింది. పడిపోయిన లారీని లేపేందుకు జెసిబి మిషన్తో చేసిన ప్రయత్నం వలన ఆ లారీ, జెసిబిల ఓనరు అంబికా వాసు అక్కడికక్కడే మరణించాడు.12వ తేదీ రాత్రి రాయనపేట పరిధిలో దొంగతనంగా గోదావరి ఒడ్డున అక్రమంగా ర్యాంపు ఏర్పాటు చేసుకొని, వీర్రాజు అనే ఎటపాక వాస్తవ్యుడు ట్రాక్టర్ల ద్వారా దొంగ ఇసుక తోలుతున్న క్రమంలో కూలి పనికి వచ్చిన కోడి చరణ్ అనే రాజుపేట యువకుడు ట్రాక్టర్ తిరగబడటం వల్ల ప్రాణాలు కోల్పోయాడు. మైనింగు, రెవెన్యూ అధికారులు, పోలీసు యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన ఈ అక్రమ ఇసుక దందా నడుస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ ఇసుక దందాను మొదటి నుంచి వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ పోరాటం చేస్తూ ఉంది. సిపిఎం పార్టీ ఇసుక దందాను వ్యతిరేకిస్తూ పోరాటం చేస్తున్న ప్రతి సందర్భంలో ఇసుక దొంగలు పోలీసుల సహకారంతో బయటపడుతున్నారు.2022లో



సిపిఎం పార్టీ జెండాలతో ప్రదర్శనగా వెళ్లి అడ్డుకుంటే పోలీసులు ఆ ఇసుక దందా కొనసాగిస్తున్న వ్యక్తికి అండగా వచ్చి ఈ ధర్నా చేస్తున్న వారిని భయపెట్టి పంపించడానికి ప్రయత్నం చేశారు. అక్రమమైన పద్ధతిలో ఇసుక వ్యాపారం అనేది లేకపోతే, సక్రమమైన పద్ధతిలో ఇసుక తెచ్చుకోవడానికి అవకాశం ఉంటే, దొంగతనం చేయాల్సిన అవసరం ఉండేది కాదు. ఇలా ప్రాణాల మీదికి తెచ్చుకునే పరిస్థితి వచ్చేది కాదు. అడ్డదారిలో కోట్లు సంపాదించాలనే అత్యాశతో దొంగ ఇసుక ద్వారా ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఈ అక్రమ ఇసుక పద్ధతిని ఇకనైనా అధికారులు పట్టించుకొని నిర్మూలించకపోతే, సిపిఎం పార్టీగా ఈ అధికారుల మీదకు, పోలీసు వ్యవస్థ మీదకు కూడా పోరాటానికి రావాల్సి ఉంటుందని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఐ.వి. హెచ్చరించారు. అలాగే "తప్పుడు పద్ధతులకి సహకరించే అధికారులు చివరకు ఏమవుతారో, ఓబులాపురం మైనింగ్ కేసులో ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి కి ఏం జరుగుతుందో మనం కళ్ళారా చూస్తున్నామని, అలాగే గతంలో ఎటపాక సి.ఐ.గా బాధ్యతలను నిర్వహించిన గీతా రామకృష్ణకు ఏ గతి పట్టిందో మనందరికీ తెలుసని" అటువంటి పరిస్థితులను అధికారులు తెచ్చుకోవద్దని మీ బాధ్యతలను మీరు కచ్చితంగా నిర్వర్తించి, సమాజానికి సహకరించాలని సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేస్తున్నదని ఐ.వి. అన్నారు. కూలి పని కోసం వచ్చిన గిరిజన యువకుడు కోడి చరణ్ ప్రాణాలు పోవడానికి కారణమై, దొంగ ఇసుక తోలిస్తున్న యజమాని "ఆ యువకుడికి నష్టపరిహారంగా కోటి రూపాయలు చెల్లించాలని," దొంగ ఇసుక తోలుతున్న ఆ వీర్రాజు అనే వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసువారిని, అధికారులను సిపిఎం పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని ఐ.వి. అన్నారు.

## టిడ్కో గృహాలను వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలి

### కాంగ్రెస్ నాయకుడు బి.ఆర్. గౌస్ డిమాండ్



**ఒంగోలు, మే 13 (నవభూమి ) :** టిడ్కో గృహాలను పూర్తి చేసి పేద, మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను సాకారం చేయాలని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్. గౌస్ డిమాండ్ చేశారు.గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఒంగోలు నగరంలో పేద, మధ్యతరగతి వర్గాల ప్రజల గృహాల కల్పనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్మించ తలపెట్టిన టిడ్కో గృహాలు 6000 మంది లబ్ధిదారుల కొరకు స్థల సేకరణ జరిగి, నిర్మాణం మొదలుపెట్టి దాదాపు పూర్తికావచ్చాయి. కానీ, ఎన్నికల నెపంతో అప్పటి టీడీపీ ప్రభుత్వం లబ్ధిదారులకు కేటాయించకుండా ఎన్నికలకు వెళ్లిందని ఆయన ఆరోపించారు.ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం గృహ నిర్మాణాలను నత్తనడకన కొనసాగించిందని, మరలా అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం అధికారం వచ్చి సంవత్సరం గడుస్తున్నా ఇంతవరకు టిడ్కో ఇళ్లను పూర్తి చేసి అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలమైందని గౌస్ విమర్శించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక సభల్లో మాట్లాడుతూ జూన్ 12వ తేదీన ఆరు జిల్లాల్లో టిడ్కో గృహాల గృహప్రవేశాలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెబుతున్నప్పటికీ, వాటిలో ఒంగోలు పేరు లేకపోవడం శోచనీయమని ఆయన అన్నారు.ఇకనైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి త్వరితగతిన చర్యలు చేపట్టి టిడ్కో గృహాలను మరమ్మత్తులు చేసి, నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి, మౌలిక సదుపాయాలు కల్పించి వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలని గౌస్ కోరారు.

## ఉపాధ్యాయ బదిలీల ఖాళీలపై వర్క్ షాప్



**అమలాపురం మే13.( నవభూమి ప్రతినిధి)** త్వరలో జరుగునున్న ఉపాధ్యాయ బదిలీల పాఠశాలల్లో ఏర్పడి ఖాళీ పోస్టులపై వెరిఫికేషన్ నిమిత్తం ఒకరోజు వర్క్ షాప్ మంగళవారం నిర్వహించారు అమలాపురం మండల సమనస ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాష ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్ షాప్ లో పాఠశాలల్లో కేడర్ స్ట్రెంగుత్ క్లియర్ వేకెన్సీలు అపోర్షన్ వేకెన్సీలు అయిదు బై ఎనిమిది సంవత్సరాల ఖాళీలు. స్టడీ లీవ్స్. మిగులు ఉపాధ్యాయుల వివరాలు ఎంఈఓ లు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల నుంచి సేకరించారు మండల విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఐటీ సిబ్బంది హాజరయ్యారు పనిచేస్తున్న వారి వివరాలు ఖాళీలు క్లియర్ వేకెన్సీల ఖచ్చితమైన సమాచారాన్ని ఇవ్వాలని డి ఈ ఓ సలీం భాష సూచించారు. ఈ సమావేశంలో సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి మమ్మీ ఉపవిద్యాశాఖ అధికారులు జి సూర్యప్రకాశరావు బి రామలక్ష్మణమూర్తి డిఇఓ కార్యాల అసిస్టెంట్ డైరెక్టర్ (సర్వీసెస్) పి నాగేశ్వరరావు ఐటి సిబ్బంది సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు సుబ్రమణ్యం పి రాంబాబు డాక్టర్ ఎంకే భీమారావు డిఎస్ఓ జీవీఎస్ సుబ్రమణ్యం అధికారులు పాల్గొన్నారు


## పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్



**మాడుగుల మే 13 నవభూమి :** మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక పంచాయితీరాజ్ అతిథి గృహంలో సోమవారం పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు గురించి సంబంధిత అధికారులు స్థానిక నాయకులతో ఎమ్మెల్యే బండారు సత్య నారాయణమూర్తి సమావేశం నిర్వహించారు. మాడుగుల లో కళాశాల ఏర్పాటు పై సుదీర్ఘ చర్చలు జరిపారు.మాడుగుల లో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు పై ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది అని అన్నారు.కావున పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు కోసం స్థలం పరిశీలన వసతి, కోర్సులు తదితర వంటి వాటిపై చర్చించారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పల రాజు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

**మాడుగుల మే 13 నవభూమి :** మాడుగుల : మాడుగుల నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి విశాఖపట్నం జిల్లా పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన నియోజక వర్గం లోని నాలుగు మండలాల వివిధ సమస్యల గురించి సభకు వివరించారు.ప్రతి మండలం లోని ప్రజలు వారి సమస్యలను తన దృష్టికి తీసుకు వచ్చినట్లు ఆయన తెలిపారు.ఆ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చానని , ఆ సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.



నవభూమి
www.navabhoomi.in
హైదరాబాద్
9
బుధవారం
14,మే 2025


# అధికారులూ పనితీరు మార్చుకోండి



**విజయనగరం-నవభూమి :** జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలపై కొందరు అధికారులు కనీసం సమాచారం ఇవ్వడం లేదని, ఇకనైనా పనితీరు మార్చుకోవాలని, తప్పు చేస్తే విడిచిపెట్టేదే లేదని ఇన్‌చార్జ్ మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. కలెక్టరేట్ సమావేశమందిరంలో సోమవారం సాయంత్రం ఆమె అధ్యక్షతన జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్ష(డీఆర్‌సీ) సమావేశం ఆద్యంతం వాడీవేడిగా సాగింది. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులే అధికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. అధికారులు ఇలా ఉంటే అభివృద్ధి ఎలా జరుగుతుందని మంత్రి ప్రశ్నించారు. ఇకనైనా పనితీరు మార్చుకోవాలని సుతిమెత్తగా హెచ్చరించారు. తొలుత వివిధ ప్రజాప్రతినిధులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకంనాగమాధవి, ఎమ్మెల్సీ రఘురాజులు మాట్లాడుతూ, ఆర్‌అండ్‌బీ రోడ్లు ఆక్రమించుకున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రస్తావించారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆక్రమించుకున్న స్థలాలకు పంచాయతీ అధికారుల అనుమతులు, విద్యుత్ అధికారులు విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేస్తున్నారని చెప్పారు. దీనిపై ఇన్‌చార్జి మంత్రి అనిత స్పందిస్తూ ఆక్రమణలపై వెంటనే విచారణ చేయాలని ఆదేశించారు. నిర్లక్ష్యంగా ఉంటే సరైంది కాదని హెచ్చరించారు. గ్రామీణ మంచినీటి సరఫరా పథకానికి సంబంధించి ఎస్ఈ కవిత మాట్లాడుతూ, జిల్లాలో తాగునీటి సమస్య లేదని, అందరికీ నీటిని సక్రమంగా అందిస్తున్నామన్నారు.

## ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి





**బాపట్ల - నవభూమి :** ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించా లని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో విద్యుత్, డి.ఆర్.డి.ఎ, సోలార్ కంపెనీ డీలర్లుతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన్ పథకం క్రింద ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన్ పథకం క్రింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారు లకు వెంటనే బ్యాంక్ రుణాలను మంజూరు చేయాలని ఆయన చెప్పారు. సోలార్ కంపెనీలు వారికి కేటాయించిన ప్రాంతాల్లో మాత్రమే పనులు చేపట్టాలని చెప్పారు. డిస్కమ్ అధికారులు సోలార్ కంపెనీ ప్రతి నిధులను ఇబ్బంది పెట్టవద్దని ఆయన చెప్పారు. సోలార్ డీలర్ల ను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ట్రాన్స్ కో ఎస్.ఇ శ్రీనివాసరావు, సోలార్ కంపెనీ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.


## దయా బాబు కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటా



**బాపట్ల-నవభూమి :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు తానికొండ దయాబాబు పార్థివ దేహానికి మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి. దయ బాబుతో తనకున్న అనుబంధాన్ని కుటుంబ సభ్యులకు వివరించారు. కుటుంబానికి అన్ని విధాల ఎల్లవేళలా అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ కుటుంబ సభ్యులకు తెలిపారు.


## ప్రభుత్వ వైద్యశాల నర్సులకి ఘన సన్మానం

### వైద్యాధికారి గోపీనాథ్



**మద్రిపాడు (నవభూమి ):** మండల కేంద్రమైన మద్రిపాడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మద్రిపాడు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ తెలుగుయువత నాయకులు ముప్పాళ్ల వెంకట్ చౌదరి ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యాధికారి గోపి నాథ్ సమక్షంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించి నర్సులందరని ఘన సన్మానం చేశారు ఈ సందర్భంగా ముప్పాల వెంకట చౌదరి మాట్లాడుతూ తల్లి కంటే ముందు బిడ్డను చూసేది నర్స్, దేవుడు లాంటి వైద్యుల తర్వాత అలాంటి సేవలను అందించేది నర్స్. నిస్వార్థ సేవ చేస్తూ ప్రతి రోగినీ సొంత వారిలా చూసుకుని రోగ నివారణ చేసేది నర్సు అని వారి సేవలను ఆయన కొనియాడారు. నర్సులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు గంగిరెడ్డి చెన్నకృష్ణారెడ్డి, ఆరికట్ల పుల్లయ్య నాయుడు, తోడేటి నరేష్, పటాన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు..

## దయా బాబు మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి దిగ్భ్రాంతి





**బాపట్ల - నవభూమి :** తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ప్రదాన కార్యదర్శి , సీనియర్ నేత తానికొండ దయాబాబు మృతి పట్ల తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. దయా బాబు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దయా బాబు మరణం తెలుగుదేశం పార్టీకి, ఆయన కుటుంబానికి తీరని లోటు అన్నారు. తెలుగుదేశం పార్టీ ఒక క్రమశిక్షణ కలిగిన నాయకున్ని కోల్పోయిందన్నారు. తన జీవితాంతం తెలుగుదేశం పార్టీ కోసం పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేశారని కొనియాడారు. అందరినీ ఆప్యాయంగా చిరునవ్వుతో పలకరించే దయాబాబు మరణం జీర్ణించుకోలేనిదన్నారు. తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు ప్రధాన కార్యదర్శిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు తొలి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని ఎమ్మెల్యే ఏలూరి గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వ హయాంలో రాక్షస పాలనను నిర్భయంగా ఎదిరించి ఖండించారని గుర్తు చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని దేవుని ప్రార్థించారు. దయ బాబు కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆకాంక్షలకు

# అనుగుణంగా అధికారులు పనిచేయాలి





**బాపట్ల - నవభూమి :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని 20 సూత్రాల కార్యక్రమాల అమలు ఏపీ చైర్మన్ లంకా దినకర్ బాబు అన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టుల అమలు, పురోగతి, మౌలిక సదుపాయాల కల్పనలో 20 సూత్రాల కార్యక్రమాల అమలు తీరుపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. వ్యవసాయ, పశుసంవర్ధక, డ్వామా, డి ఆర్ డి ఏ, ఆర్డబ్ల్యూఎస్, పిఆర్, గృహ నిర్మాణ, నైపుణ్యాభివృద్ధి సంస్థ, విద్యుత్, పబ్లిక్ హెల్త్, మెప్మా, పర్యాటక శాఖలపై ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంతో అధికారులంతా సమన్వయంతో విధులు నిర్వహించాలని 20 సూత్రాల కార్యక్రమాల ఏపీ చైర్మన్ తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధానమంత్రి, స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం పనిచేస్తున్నారన్నారు. వారి ఆలోచనలకు తగినట్టుగా అధికారులంతా కలిసి పని చేసినప్పుడే సత్ఫలితాలు వస్తాయన్నారు. ప్రస్తుతం బాపట్ల జిల్లా జిడిపి 11.2 శాతం ఉండగా, రానున్న ఏడాదిలో 15 శాతానికి చేరేలా అధికారులు కృషి చేయాలన్నారు. అభివృద్ధి వైపు బాపట్ల జిల్లా అడుగులు వేయాలంటే క్షేత్రస్థాయిలో అధికారులు కృషి చాలా ముఖ్యమన్నారు. నీతి ఆయోగ్ సూచనలను పరిగణనలోకి తీసుకుని వాటికి అనుగుణంగా పని చేయాల్సి ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయంలో సాగు విస్తరణం పెరిగితే, రసాయనాల వినియోగం పూర్తిగా అరికట్టవచ్చన్నారు. సూర్యలంక, రామాపురం, మోటుపల్లి బీచ్ లు అభివృద్ధి చెందితే స్వర్ణాంధ్ర ప్రదేశ్ లో బాపట్ల జిల్లాను భాగస్వామ్యం చేయవచ్చన్నారు. పర్యాటక రంగంగా అభివృద్ధి చేయాలని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పడేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. సమాజంలో ఎలాంటి భేదాలు లేకుండా ప్రజలందరికీ సమానంగా హక్కులు, వనరులు కల్పించడమే అంతిమ లక్ష్యమన్నారు. ప్రకృతి వ్యవసాయంలో 70 వేల ఎకరాలు ప్రస్తుతం సాగవుతుండగా రామన్న సంవత్సరంలో మరింత పెంచాలని చైర్మన్ దినకర బాబు చెప్పారు. పీఎం ఫసల్ బీమా పథకంపై అవగాహన కల్పించకపోవడంతో రైతులు నష్టపోతున్నారన్నారు. ప్రీమియం సొమ్ము సకాలంలో చెల్లించేలా అవగాహన కల్పించాలన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద ప్రస్తుతం 1.42 లక్షల మంది లబ్ధిదారులు తమ పేర్లు నమోదు చేసుకున్నారని, గడచిన ఆరేళ్లలో రూ.800 కోట్లు రైతులకు అందాయన్నారు. గతేడాది 1,29,502 టన్నుల ఎరువులు కాగా, ఐదేళ్లలో 6,17,584మెట్రిక్ టన్నుల రాయితీ ఎరువులు రైతులకు ఇచ్చామన్నారు. బిందు సేద్యంతో పంటల దిగుబడి గతేడాది 30% పెరిగిందన్నారు. తుంపర సేద్యంలో 3000 ఎకరాల విస్తీర్ణం లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఒంగోలు గిత్త ఎద్దుల జాతి వృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. గడిచిన మూడేళ్లలో 9,418 కృత్రిమ పశుగర్భ దారుణతో పశువులు ఉత్పత్తి చేశామన్నారు. జిల్లాలో ప్రజల అవసరాలకు తగినట్టుగా పాల ఉత్పత్తి పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉపాధిహామీపథకం అమలులో నిధులు దుర్వినియోగం గాకుండా అధికారులు పనిచేయాలని చైర్మన్ దినకర బాబు తెలిపారు. గతేడాదిలో 65లక్షల పనిదినాలతో రూ.195 కోట్లు వినియోగించాలని లక్ష్యం కాగా, రూ.182 కోట్లు ఖర్చు చేయడం ఏమిటని ప్రశ్నించారు. మెటీరియల్ కాంపోనెంట్ లోనూ రూ.110 కోట్లు లక్ష్యం కాగా, రూ.90 కోట్లు వెచ్చించటమేమిటని ఆరా తీశారు. పూర్తిస్థాయిలో లక్ష్యాలను చేరుకోలేకపోవడంతో జిల్లాకు రావలసిన నిధులు కోల్పోయామని అసంతృప్తి వ్యక్తం చేశారు. పనుల జాప్యంతో రూ.56 కోట్లు నిధులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే విడుదలయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. గత ఐదేళ్లలో మెటీరియల్ కాంపోనెంట్ వ్యయం ద్వార కల్పించిన ఉపాధి పనులలో ఆస్తుల నాణ్యత, నిబంధనలకు విరుద్ధంగా చేసిన వ్యయంపైనా విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. కూలీలకు పని దినాలు కల్పిస్తూ అమృత్ సరోవర్, పశువుల షెడ్, ఇంకుడు గుంతల నిర్మాణంలో లక్ష్యాలు చేరుకోవాలన్నారు. అర్హత కలిగిన కుటుంబానికి నిర్దేశిత 100 రోజుల పనిదినాలు కల్పించాల్సి ఉండగా, సగటున కేవలం 40 రోజుల పనిదినాలు మాత్రమే కల్పించడం ఏమిటని ప్రశ్నించారు. లక్ష్యాలను అధికంగా నిర్దేశించుకున్నప్పుడే పేదలకు కనీసం పని దినాలు కల్పించే అవకాశం ఉంటుందన్నారు. జలవనరులు అందుబాటులో లేకుండా గృహాలకు ట్యాప్ కనెక్షన్ ఇస్తే ఏం ప్రయోజనమని 20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ ప్రశ్నించారు. గడిచిన ఐదేళ్లలో రూ.587.56 కోట్ల నిధుల అంచనాతో 1,420 పనులను మంజూరు చేస్తే, కేవలం రూ.38.77కోట్ల విలువైన 325 పనులు పూర్తి చేయడమేమిటిని ఆరా తీశారు. జల్ జీవన్ మిషన్ కింద ఏర్పాటుచేసిన కొళాయి కనెక్షన్లకు జల వనరుల లభ్యత లేక సురక్షిత శుద్ధ జలం అందడం లేదన్నారు. పేదలకు మంజూరు చేసిన గృహాలలో తాగునీరు, రహదారులు, విద్యుత్ వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేకపోతున్నారన్నారు. పనులలో పురోగతి లేని గుత్తేదారులను తొలగించి కొత్తవారికి కేటాయించాలన్నారు. పల్స్ సర్వేలో పక్కాగా వివరాలు సేకరించాలన్నారు. గ్రామీణ సడక్ యోజన కింద రూ.70.49 కోట్ల అంచనా వ్యయంతో 8 రహదారులు, మూడు బ్రిడ్జిలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. మొత్తంగా 54.27 కి.మీ. పొడవున చేపట్టే పనులలో ఇప్పటివరకు 27.08 కి.మీ. సంబంధించిన రూ.17.09 కోట్ల పనులు జరుగుతున్నాయన్నారు. ఒక పని ప్రారంభం కాలేదన్నారు. జిల్లాలో 14 ఆవాస గ్రామాలకు రహదారులు అనుసంధానం కాలేదన్నారు. గ్రామాలలో రోడ్లు నిర్మిస్తున్నారు. కానీ సైడ్ కాల్వలు విస్మరించడం ఏమని నిలదీశారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వాటిని ఎందుకు గుర్తించడం లేదని ప్రశ్నించారు. పంచాయతీరాజ్ కింద 2,250 కిలోమీటర్ల మేర రహదారులుండగా, 75 కిలోమీటర్ల మేర రహదారులు మరమ్మతులకు గురయ్యాయన్నారు. 50,415 గృహాలు జిల్లాకు మంజూరు కాగా, 18,297 గృహాలు పూర్తయ్యాయన్నారు. నివాసయోగ్యమైన మౌలిక సదుపాయాల కల్పన లేక లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారు. పేదలు తమ గృహాలను నిర్మించుకోలేక పోతున్నారన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు వెంటనే చర్యలను తీసుకోవాలని అధికారులకు సూచించారు. 2,304 టిడ్కో గృహాలు కేటాయించగా, 430 గృహాలనే లబ్ధిదారులు నమోదు చేసుకున్నారన్నారు. పర్యాటకంగా బాపట్లను అభివృద్ధి చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని దినకరబాబు చెప్పారు. కేంద్ర ప్రాయోజిత స్వదేశీ దర్శన్ పథకం క్రింద సూర్యలంక బీచ్ లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం రూ.97.52 కోట్లు మంజూరు అయ్యాయన్నారు. సూర్యలంక, రామాపురం బీచ్ ల " బ్లూ ఫ్లాగ్ " స్టేటస్ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం అమలులో వేగం పెంచాలన్నారు. కనిష్ఠంగా రూ.30 వేలు, గరిష్టంగా రూ.78 వేలు సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఇప్పటివరకు 71,136 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, కేవలం 1,137 మందికి మాత్రమే ఇన్స్టాలేషన్ చేయడం నిరాశజనకంగా ఉందన్నారు. పీఎం కుసుమ్ పథకం కింద జిల్లాలో 17 మెగావాట్ల ఉత్పత్తి లక్ష్యంగా 22 ఫీడర్లు ఏర్పాటు, 7 సబ్ స్టేషన్లు ప్రతిపాదించగా 83.50 ఎకరాల భూమిని గుర్తించామన్నారు. జాతీయ ఆహార భద్రత చట్టం క్రింద జిల్లాలో ఒక లక్ష 60,547 రేషన్ కార్డులకు బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. అక్రమ రవాణా జరుగుతున్న బియ్యాన్ని పట్టుకోగా, గత కొద్దికాలంలో 108 కేసులు నమోదు చేశామని, 3,790 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేసినట్లు వివరించారు. అర్హులకు మాత్రమే రేషన్ బియ్యం అందేలా చూడాలన్నారు. పొదుపు సంఘాల మహిళలను లక్షాధికారులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో "లాక్ పతి దీదీ" పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, 84,479 మందిని గుర్తించామన్నారు. రుణాల అందిస్తున్నట్లు చెప్పారు. 4 డ్రోన్లను పైలట్ ప్రాజెక్ట్ క్రింద జిల్లాలో స్వయం సహాయక సంఘాల మహిళలకు అందిస్తామన్నారు. వారికి శిక్షణతో చిన్న, సన్నకారుల రైతులకు లబ్ధి చేకూర్చే విధంగా డ్రోనుల వినియోగానికి అవకాశం కల్పిస్తామన్నారు. రాయితీపై డ్రోన్ లను కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. పీఎం విశ్వకర్మ యోజన ద్వారా కేంద్ర ప్రభుత్వం సహాయంతో 18 రకాల చేతి వృత్తుల వారికి నైపుణ్య శిక్షణ ఇస్తామన్నారు. రూ.15 వేలు విలువైన టూల్ కిట్, వడ్డీ లేని బ్యాంకు రుణం కోసం జిల్లాలో 36,192 దరఖాస్తులు వచ్చాయన్నారు. 2,649 మందికి మాత్రమే శిక్షణ పూర్తి చేశామని అధికారులు చెప్పడంతో సమగ్ర వివరాలు లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరవేయడంలో అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. పేదరిక నిర్మూలన, యువతకు ఉపాధి కల్పన, తాగునీరు అందించడమే లక్ష్యంతో అధికారులు పని చేయాలని మార్గ నిర్దేశం చేశారు. 20 సూత్రాలను అధికారులు పరిగణనలోకి తీసుకుని చక్కగా అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, సిపిఓ కె శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లే అవుట్ల క్రమబద్ధీకరణలో నిబంధనలు పాటించాలి

### జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి





**బాపట్ల -నవభూమి :** మంగళవారం, స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో బాపట్ల మున్సిపాలిటి , బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని అక్రమ లే అవుట్ ల పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. 2019 నుండి మున్సిపాలిటీ, బావుడా పరిధిలోని తొమ్మిది మండలాలలో మొత్తం 183 అనధికార లే అవుట్లను గుర్తించి వాటి వివరాలను డిటిసిపికి పంపటమైనదని అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అందులో 86 లే అవుట్లను 22ఎ కింద గుర్తించి రిజిస్ట్రేషన్ కాకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కు పంపడమైనదని మిగిలిన 97 లే అవుట్లను సబ్ డివిజన్లుగా చేసి పంపాలని వాటిని తిప్పి పంపారని వారు కలెక్టర్ కు వివరించారు. 97 లే అవుట్లకు సంబంధించి సర్వే నెంబర్లు వారీగా ఆయా తాసిల్దార్లతో సబ్ డివిజన్ చేయించి వాటి వివరాలను బావుడాకు తెలియజేయాలని రెవెన్యూ డివిజన్ అధికారులను ఆయన ఆదేశించారు. ఆ వివరాలను డిటిసిపికి పంపి వాటిని రిజిస్ట్రేషన్ చేయకుండా చర్యలు తీసుకోవాలని బావుడా అధికారులను ఆయన ఆదేశించారు. అనధికారిక 183 లే అవుట్ల క్రమబద్ధీకరణకు సంబంధించి సానుకూలంగా, సలహాలతో డిటిసిపికి అనుమతుల కొరకు లేఖ రాయాలని బావుడా అధికారులను సూచించారు. కొత్త లేఅవుట్ల అనుమతులకు వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి నిబంధనల మేరకు అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. మున్సిపాలిటీలలో, పంచాయతీలలో గృహ నిర్మాణాలకు అనుమతులకు సంబంధించి ప్రభుత్వం సూచించిన నియమాలను పి పి టి ద్వారా బావుడా అధికారి వివరించారు. ఎవరైనా గృహాలు నిర్మించుకోవాలనుకునేవారు వారి దరఖాస్తులను పంచాయతీరాజ్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా మాత్రమే చేసుకోవాలన్నారు. మరియు ద్వారా జిల్లాలో అప్రూవ్డ్ లేఅవుట్ల వివరాలను తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. లేఅవుట్లు వేసేవారు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు ప్రకారం వేసుకోవాలని ఆయన లేఅవుట్ల యజమానులకు సూచించారు. నిబంధనల మేరకు లేఅవుట్లు వేసుకునే వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆటంకం ఉండదని, వారు నిస్సందేహంగా వ్యాపారం చేసుకోవచ్చని ఆయన అన్నారు. లేఅవుట్లు వేయాలి నిర్మాణాలు జరగాలని ఆయన తెలిపారు. ఈ రకంగా లేఅవుట్ల నిర్మాణాల వలన అన్ని రంగాల వారికి ఉపాధి కలుగుతుందని, వ్యాపారం జరుగుతుందని తద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర జిడిపి రేటు పెరుగుతుందని అన్నారు. జిల్లాలో పంచాయతీ సెక్రటరీలు 167 ఏ క్రింద అడ్డగోలుగా అవకతవకలకు పాల్పడుతూ లేఅవుట్లకు అనుమతులు ఇస్తున్నారని పేపర్లో వార్తలు వస్తున్నాయి అని తెలిపారు. వార్తల ఆధారంగా ఆయా ప్రాంతాలను తనిఖీ చేసి దానికి కాలుకులైన సెక్రటరీల యొక్క నివేదిక తయారు చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆయన ఆదేశించారు. వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారులు స్వయంగా వారి తాసిల్దాలతో పర్యవేక్షిస్తూ ఇటువంటి అవకతవకలకు పాల్పడే సెక్రటరీలపై చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ప్రభాకర్, బాపట్ల, చీరాల, రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, బాపట్ల, రేపల్లె, అద్దంకి, చీరాల మున్సిపల్ కమిషనర్లు, బావుడా ప్లానింగ్ అధికారి షేక్ ఖలీషా, లైసెన్స్ టెక్నికల్ ఇంజనీర్లు, పాల్గొన్నారు.

## అగ్గికి ఆహుతైనా ఇళ్లకు ఆర్థిక సహాయం





**కుకునూరు (నవభూమి)విలేకరి మే 13:-** ఆర్థిక సహాయం అందించిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు. స్థానిక కుక్కునూరు మండలం బర్లమడుగు గ్రామంలో అనుకోకుండా మంటలు చెలరేగి రేసు రాజులు సోయం బుల్లెమ్మ అనే ఇద్దరి ఇల్లు దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఫైర్ స్టేషన్ కు ఫోన్ చేసి సమాచారం తెలియపరిచారు. వెంటనే హుటా హుటేనా ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అర్పి వేయడం జరిగింది. అయినా కూడా ఉపయోగం లేకుండా సామాన్లు మొత్తం కాలిపోయి కట్టుబట్టలతో బయటకు రావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కుక్కునూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు కుక్కునూరు ఎమ్మార్వో రమేష్ బాబు, టిడిపి పార్టీ నాయకులు చేరుకొని బాధితులకు ఒక్కొక్క కుటుంబానికి 20 కేజీల బియ్యం, కూరగాయలు, 2000 రూపాయలను, ఆర్థిక సహాయం కింద అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుక్కునూరు ఉప సర్పంచ్ పిచ్చుక రాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రమణరాజు, పులి శ్రీను, వింజరం పంచాయతీ నాయకులు నకిరకంటి భాస్కర్ రావు, రాయి ప్రసాద్ , గుర్రం ఉదయ్, బొంతు వెంకటేశ్వర్లు, మాగంటి ప్రసాద్, ఏపూరి రవి, సంపత్, కొండపల్లి శ్రీను, కంటే రాంబాబు, ఏపూరి రామయ్య, గుర్రం సందీప్ గారు, చల్లకోటి వినోద్, మాగంటి శేఖర్, నకెరకంటి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## మంచినీటి ట్యాంకుల పారిశుద్ధ్యనీ పరిశీలించిన :ఎంపీడీవో బాలాజీ







**పెద్దపంజాణి నవ భూమి న్యూస్ మే 14 :** పెద్దపంజాణి మండలంలోని పలు గ్రామ పంచాయతీ లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మరియు శ్రీ జిల్లా కలెక్టర్ గారి ఉత్తర్వుల మేరకు పారిశుద్ధ్యన్ని పరిశీలించిన ఎంపీడీవో బాలాజీ పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను అన్ని గ్రామపంచాయతీలలో చేపడుతున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాలాజీ, మండల ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ హేమలత, పంచాయతీ విస్తరణ అధికారి శారదా దేవి తెలిపారు. మండలంలో త్రాగునీటి సరఫరా పథకాలను మంచినీటి ట్యాంకుల క్లీనింగ్ క్లోరినేషన్ కార్యక్రమాలను ,పారిశుద్ధ్య నిర్వహణా కార్యక్రమాలను, మంచినీటి ట్యాంకుల పరిసరాల పరిశుభ్రతా కార్యక్రమాలను మంగళవారం అధికారులు తనిఖీ చేశారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచుల ,పంచాయతీ కార్యదర్శులు చేపడుతున్న పారిశుద్ధ్య నిర్వహణా కార్యక్రమాలను వారు పరిశీలించారు. అమ్మరాజు పల్లి, బొమ్మరాజు పల్లి, చామనేరు, ముదరంపల్లి, నిడిగుంట, శంకర్ రాయలపేట, పెద్ద వెలగటూరు, మాదనపల్లి, రాజు పల్లి గ్రామపంచాయతీలను అధికారులు సందర్శించారు. మంచినీటి నాణ్యతా నిర్వహణ పరీక్షలను నిర్వహించేందుకు త్రాగునీటి శాంపిల్స్ కలెక్షన్స్ చేశారు. అన్ని గ్రామాలలో త్రాగునీటి నాణ్యత నిర్వహణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దవెలగుటూరు సర్పంచ్ చంద్రశేఖర్, శంకర్ రాయల్ పేట సర్పంచ్ హరి, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, మహేంద్ర రెడ్డి, రిజ్వానా, నిరోషా, మయూరి, హరిత, విశ్వ మాలిని, జయ కృష్ణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ శ్రీకాంత్, గణేష్, ఉదయ్, శ్రీ రామ్ పాల్గొన్నారు.